# ఐఏఎస్ సాధించిన సింగరేణి కార్మికుడి బిడ్డ!



సింగరేణి పేరెన్నిక ప్రభుత్వ సంస్థ.137 ఏండ్లుగా అభి వృద్ధికి తోడ్పడుతుంది. ఉపాధికి కొంగు బంగార మైంది.సామాజిక అభివృ ద్ధికి తోడై నిలుస్తుంది.ప్రజా స్వామ్య పోరాటాలకు రాజకీయ గురువైయింది. పాలకులు,పెట్టుబడి ఆశించిన ఉత్పత్తి ఉత్పాద కతలో రారాజైయింది. కరంటు వెలుగులకు, చిన్న,పెద్ద పరిశ్రమలకు ఇంధనమైంది.ప్రకటించిన లెక్కల ప్రకారం 2014 --2015 ఆర్థిక సంవత్సరం నుండి 2023--2024 ఆర్థిక సంవత్సరం వరకు రాయల్టీ యితరాత్ర పన్నుల పేర కేంద్ర ప్రభుత్వానికి రూ.30,395.55 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వానికి రూ.27,266.04 కోట్లు, ఒడిశా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.0.02 కోట్లు,2019-- 2020 ఆర్థిక సంవత్సరం నుండి 2023 --2024 వరకు సామాజిక అభివృద్ధి నిర్వహణకు రూ.3,016 కోట్లు సింగరేణి కంపెనీ చెల్లించింది.ప్రభుత్వ మెడి కల్ కాలేజీ ఏర్పాటుకు రూ.500 కోట్లు,యూనియన్ పబ్లిక్ కమీషన్ పరీక్షలలో తెలంగాణ రాష్ట్ర విద్యార్థు లు ఎక్కువ మంది ర్యాంకు లను సాధించడానికి "రాజీవ్ గాంధీ అభయ హస్తం" పేర రూ.500 కోట్లు కేటాయిం చారు.ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణత పొంది మెయిన్స్ కు హాజర య్యే విద్యార్థుల కోచింగ్ కు ఖర్చు పెడుచున్నారు. అందుకే ప్రభుత్వ పరిశ్ర మలకు ప్రజాలక్ష్యం ఉం టుంది.ముందు తరాలకు భవిష్యత్తును ఇస్తుంది. సంపద వికేంద్రీకరణజరిగి కార్మికులకు,ఉద్యో గులకు మెరుగైన వేతన భత్యాలు చెల్లింపు జరిగి సామాజిక అభివృద్ధి జరుగు తుంది.ప్రైవేటు గుత్తాధిప త్యం నిలువరించబడి ధరల స్థిరీకరణ సాగుతుంది.కానిపాలకులు మాత్రం ప్రభుత్వ పరిశ్రమలను పుట్టుక,చావులతోని ఉపమానం చేస్తున్నారు.""హమరే దేశ్ మే పి.ఎస్.యు ( పబ్లిక్ సెక్టార్ యూనిట్స్) కా జన్మ్ హోతా హై ,ఓ మరణే కే లీయే హోతా హై,యే బూలే నహి కిసీకా బాల్ మృత్యు హో జాత హై,కిసీకా యువ హో నే కే బాద్ మృత్యు హోత హై,కోయి ఏక్ పరివార్ కో దుబోకే మర్ తా హై,తో పచ్చాస్ పరివార్ కా దుబోకే మర్ తా హై,లేకిన్ మర్ ణా తై హై,ఏక్ తో యే స్థితి హై,అబ్ ఇస్ కే రాస్తే ఖోజే గయే,తో క్యా రాస్తే ఖోజే గయే ? యాతో బంద్ కర్ దో,యాతో ప్రైవేటైజ్ కర్ దో,దో రాస్తే ఖోజే గయే !

**జన్మనిచ్చిన తల్లి లాగా**

ఉపాధిని ఇచ్చిన సింగరేణి కంపెనీని కూడా తల్లిగా అభిమానిస్తారు.తల్లి ఒడి లో పెరిగినట్టుగా మూడు తరాల కుటుంబాలు బొగ్గు ఉత్పత్తిలో పాల్గొన్నారు. కార్మికుల పిల్లలు కూడా ఉన్నత విద్యలో,వివిధ రంగాలలో రాణించి వృద్ధిలో కి వచ్చారు.తండ్రులనుండి వచ్చిన వృత్తి నిబద్ధతను వారసత్వంగా తమ వ్యాపకాల్లో పాటించుచు న్నారు.ఈ మధ్య వెల్లడైన సివిల్ సర్వీసు ఫలితాలలో సింగరేణి కార్మికుడి కూతు రు గుడెల్లి సృజన ఆల్ ఇండియాలో 55వ,ర్యాంకు సాధించి అందరి మన్ననలు పొందుతుంది.తండ్రి గుడెల్లి రాజేశం రామగుండం ఏరియా -3 లోని ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ -1 లో జనరల్ అసిస్టెంట్ కాగా తల్లి రాణి గృహిణి.వీరిది పెద్దపల్లి జిల్లా,రామగిరి మండలంలో ని సింగరేణి ప్రభావిత పన్నూరు గ్రామం.ముగ్గురు సంతానంలో సృజన కూతు రు కాగా అన్న రవి తేజ బిటెక్ గ్రాడ్యుయేట్ గా సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ఉద్యోగాన్ని వదిలిపెట్టి సినిమా ఇండస్ట్రీలో అసిస్టెంట్ డైరెక్టర్ గా వెలుగొందుతు న్నాడు.తమ్ముడు విష్ణు తేజ ఒడిశా ఎన్ఐటి(నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నా లజీ)లో అభ్యసించి ఉద్యో గం చేస్తున్నాడు. ఇక గుడెల్లి సృజన మంథని జెఎన్టీయు(జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ)లో బిటెక్



గ్రాడ్యుయేట్ పూర్తి చేసింది. సాఫ్ట్ వేర్ ఉద్యోగాన్ని కాదని సివిల్స్ లక్ష్యంగా చదివింది.గ్రూప్ -1 లో 35వ,ర్యాంకు సాధించి డిఎస్పి(డిప్యూటీ సూప రింటెండెంట్ ఆఫ్ పోలీస్)గా హైదరాబాద్ పోలీస్ అకాడమీలో ట్రైనింగ్ చేస్తుంది.ఈ సమయంలోనే వెల్లడైన "ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ ఫలితాల్లో 55వ,ర్యాంక్ ను సాధించిం ది.ఐఎఎస్(ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్)లో జాయిన్ కాబోతుంది. ఐఎస్ అంటే శాశ్వత ప్రభుత్వ యంత్రాంగంలో కార్యనిర్వాక అధికారిగా, పాలనాధికారిగా న్యాయా ధికారిగా విధులను నిర్వహి స్తూ ప్రజలకు సేవ చేసి ప్రజాస్వామ్య ఉన్నతిని ఎలుగెత్తే ఉద్యోగం. గుడెల్లి సృజన కూడా ఉన్నతమైన,ఆదర్శవంతమైన ప్రభుత్వ పాలనాధికారిగా రాణించాలని,పేరు తెచ్చుకో వాలని సింగరేణి కార్మికులు కోరుకుంటున్నారు.

**- మేరుగు రాజయ్య**

**వాట్సప్:9441440791**



## ఎస్ఐఆర్ ప్రక్రియపై బీఆర్ఎస్ ప్రత్యేక దృష్టి

**అశ్వరావుపేట, జూలై 30 (తెలంగాణ వాణి):**
అశ్వారావుపేట మండలంలోని బచ్చువారిగూడెం, గుమ్మడవల్లి, కోయరంగాపురం, వినాయకపురం గ్రామాల్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) ప్రక్రియను బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ జూపల్లి రమణరావు, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి తదితర నాయకులు పరిశీలించారు. బీఎల్ఓలను కలిసి నమోదు పురోగతిని సమీక్షించిన నాయకులు, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించి, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయింపుకు గురికాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బచ్చువారి గూడెం వనపర్తి మహేశ్వరావు, బి ఎల్ ఎ ఎల్లయ్య, మడకం దుర్గారావు చీమడా బోయిన పెద్ద వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, సాయిల సత్యం, సాయిల బాబురావు, గ్రామ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు సాయిల మల్లికార్జున రావు, వీరబాబు, శేఖర్, రవి, ప్రవీణ్ కృష్ణ అర్జునరావు ము త్యాలరావు బి ఎల్ ఏ కురేష్, గిరిసాయికట్ట సత్యనారాయణ, తుంపాటి రమేష్, కన్నమ్మ, బి ఎల్ ఓలక్ష్మి, వీఆర్ఏవిజయ్, నాగు, విజ్ఞాన్, ముత్యాలరావు, వీరమ్మ పార్టీ కార్యకర్తలు, బూత్ స్థాయి ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలి

- మెనూ షెడ్యూల్‌ను తప్పనిసరిగా అమలు చేయాలి
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

**ములుగు,జూలై30(తెలంగాణ వాణి):**
వసతి గృహాలలోని విద్యార్థులకు నాణ్యమైన,రుచికరమైన భోజనం అందించాలని తప్పనిసరిగా మెనూ పాటించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఎస్సీ ప్రీ-మెట్రిక్ హాస్టళ్లలో 2026--27 విద్యా సంవత్సరానికి



అమలు చేయనున్న వారాంత ఆహార మెనూ పోస్టర్‌ను తన ఛాంబర్‌లో జిల్లా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన, రుచికరమైన భోజనం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం రూపొందించిన మెనూ షెడ్యూల్‌ను తప్పనిసరిగా అమలు చేయాలని, ప్రతిరోజు నిర్ణయించిన ఆహార పదార్థాలనే విద్యార్థులకు అందించాలని సూచించారు.విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహార అవసరాలను దృష్టిలో ఉంచుకుని అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం అల్పాహారం, రాత్రి భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు.

# ధరణి అక్రమాలపై ఉక్కుపాదం.. బాధ్యులపై కఠిన చర్యలు!

- ధరణి మోసాల వెనుక ఉన్న నిజాలు త్వరలోనే బయటపెడతాం : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- పేదల భూములు కాజేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు అని ప్రకటన

**కల్లూరు, జులై 30 (తెలంగాణ వాణి)**
: కల్లూరు తల్లాడ మండలాల ప్రజా దర్బార్ సదస్సులో మంత్రి శ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ ధరణి పోర్టల్ ద్వారా జరిగిన భూ అక్రమాలను సమూలంగా వెలికితీసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. గురువారం కల్లూరులోని డీఎన్‌పీ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన సత్తుపల్లి క్లస్టర్ ప్రజాదర్బార్‌లో ఆయన పాల్గొని, ప్రజల నుంచి స్వయంగా అర్జీలు స్వీకరించారు.




**- ధరణి అక్రమాలు బాహ్య ప్రపంచానికి వెల్లడిస్తాం**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ధరణి వ్యవస్థను ఆసరాగా చేసుకుని అనేక అక్రమాలు, భూముల మళ్లింపులు, ప్రభుత్వ భూముల అక్రమ బదిలీలు జరిగాయని తెలిపారు. పేదల భూములను ఎలా కాజేశారో సమగ్ర విచారణ ద్వారా ఆధారాలతో సహా త్వరలోనే ప్రజల ముందుకు తెస్తామన్నారు. ఎంతటి వారైనా సరే తప్పు చేసిన వారిని వదిలిపెట్టేది లేదని, కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు.

**- 50 ఏళ్ల రెవెన్యూ సమస్యలకు పరిష్కారం**

సత్తుపల్లి, కల్లూరు ప్రాంతాల్లో గత 50 ఏళ్లుగా నలుగుతున్న భూ సమస్యలను సమగ్ర భూ రీ-సర్వే ద్వారా పరిష్కరిస్తున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. మరో ఏడాదిన్నర వ్యవధిలో రాష్ట్రవ్యాప్తంగా సర్వే పూర్తి చేసి రైతులకు, భూయజమానులకు శాశ్వత పరిష్కారం అందిస్తామన్నారు.ఈ ప్రజాదర్బార్‌లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్‌రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## టేకులపల్లి మండలంలో సర్ కార్యక్రమంపై ఎమ్మెల్యే కోరం కనకయ్య పరిశీలన



**టేకులపల్లి:తెలంగాణవాణి,జూలై 30**
గురువారం ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య సర్ పై ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జి గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు టేకులపల్లి మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో పర్యటించి సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ ) కార్యక్రమం అమలును పరిశీలించారు.ఈ సందర్భంగా బోడు,రామచంద్రుపేట ,కొప్పురాయి,ఎ ర్రాయిగూడెం గ్రామ పంచాయతీలను సందర్శించిన వారు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. కొత్త ఓటర్ల నమోదు, పేర్ల సవరణలు, చేర్పులు, తొలగింపులపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, పూర్తి పారదర్శకతతో, నిబంధనల ప్రకారం సర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. బి ఎల్ ఓ లు, బి ఎల్ ఎ లతో సమావేశమై గ్రామాల వారీగా కార్యక్రమ పురోగతిపై పూర్తి నివేదికను స్వీకరించి, పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లక్కినేని శ్యామ్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు,కోరం సురేందర్ , ఆత్మ కమిటీ చైర్మన్ మంగీలాల్ ,సర్పంచులు వాసం సువర్ణ, చింత కళ్యాణ్,పోదేం స్వరూప, ఊకె రమేష్ స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బి ఎల్ ఓ లు, బి ఎల్ ఎ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బోడు ఎక్స్‌రోడ్డు ఆటో యూనియన్ ఐఎఫ్‌టీయూ స్టిక్కర్ల ఆవిష్కరణ

**టేకులపల్లి, జూలై 30 (తెలంగాణ వాణి):**
బోడు ఎక్స్‌రోడ్డు ఆటో యూనియన్ (ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో గురువారం ఐఎఫ్‌టీయూ స్టిక్కర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు డి. ప్రసాద్, యూనియన్ అధ్యక్షుడు ఎండి షఫీ, కార్యదర్శి నెల్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆటో కార్మికులు ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రయాణికులతో మర్యాదగా వ్యవహరిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. అలాగే ఆటో కార్మికులకు ఏడాదికి రూ.12 వేల నిరుద్యోగ భృతి మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సతీశ్ , సాయి పవన్, మహేష్,



సందీప్,జంపన్న,చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణం గడువులోగా పూర్తి చేయాలి: కలెక్టర్ దివాకర్ టీఎస్



**ఖమ్మం, జూలై 30 (తెలంగాణ వాణి):**
జిల్లాలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకులాల పనులను నిర్ణీత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ అధికారులను ఆదేశించారు. రఘునాథపాలెంలో రూ.200 కోట్లతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ బాలుర గురుకుల పాఠశాల నిర్మాణ పనులను గురువారం ఆయన పరిశీలించారు. జిల్లాలో ఐదు యంగ్ ఇండియా గురుకులాలు నిర్మాణంలో ఉన్నాయని, విద్యతో పాటు క్రీడలు, సాంకేతిక నైపుణ్యాలకు అవసరమైన అన్ని ఆధునిక సౌకర్యాలు కల్పించాలని సూచించారు.అలాగే రఘునాద పాలెంలోని స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ బాలుర గురుకుల భవనాన్ని నెలరోజుల్లో పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

## భారీ వర్షాలతో ప్రజలు అందరు జాగ్రత్తగా ఉండాలి

- అవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్ళవద్దు
- -రొయ్యూరు గ్రామ సర్పంచ్ కావిరి అర్జున్.

**ఏటూరునాగారం,జూలై30(తెలంగాణ వాణి):**
ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని రొయ్యూరు గ్రామంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అందరు జాగ్రత్తగా ఉండాలని రొయ్యూరు గ్రామ కావిరి అర్జున్ అన్నారు అదేవిదంగా మీకు ఎలాంటి ఇబ్బంది ఉన్న గ్రామపంచాయతికి తెలియజేయండి ప్రజల కొరకు 24గంటలు అందుబాటులో ఉంటామని అలాగే మీ ఇంటి చుట్టు పరిశుభ్రత అలాగే తడిసినా కరెంట్ స్తంబాలు రోడ్లపై గుంతలు మీ యొక్క పిల్లల జాగ్రత్తలు పాటించాలి మీరు త్రాగే మంచి నీరు వేడి చేసుకొని తాగాలని ముఖ్యంగా జ్వరాలు ఇతర వ్యాధులు రాకుండా తాగు జాగ్రత్తలు



తీసుకోవాలని అలాగే చాపల వేటకు వెళ్లకూడదని వర్షాలు తగ్గేవరకు ఎవరు చాపల వేటకు ఎల్లవద్దని అన్నారు అవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్ళవద్దని అన్నారు



## ప్రతిపాదిత పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో కృష్ణవేణి

**కన్నాయిగూడెం, జూలై 30 (తెలంగాణ వాణి):**
ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం భూపతిపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేయనున్న ప్రతిపాదిత పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి గురువారం పరిశీలించారు.
చిట్యాల గ్రామం నుంచి భూపతిపూర్‌కు పోలింగ్ కేంద్రం మార్పు ప్రతిపాదన నేపథ్యంలో భవనం, ర్యాంప్, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలను తనిఖీ చేశారు. అలాగే గ్రామస్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకుని, ఓటర్లకు సౌకర్యవంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వృద్ధులు, దివ్యాంగులకు చేరువలో కొత్త పోలింగ్ కేంద్రాలు: ఆర్డీవో కృష్ణవేణి

**ములుగు, జూలై 30 (తెలంగాణ వాణి):**
వృద్ధులు, దివ్యాంగులు సులభంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు ములుగు నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీవో కృష్ణవేణి తెలిపారు .గురువారం వెంకటాపూర్ మండలంలోని సుబ్బక్కపల్లి, పేర్కపల్లి గ్రామాల్లో ప్రతిపాదిత పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఓటర్ల సౌకర్యార్థం ప్రస్తుతం ఉన్న పోలింగ్ కేంద్రాల నుంచి ఓటర్లను విభజించి కొత్త కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామసభల ఆమోదంతో ఈ ప్రతిపాదనలు చేపట్టినట్లు వెల్లడించారు.








## రూ.2.77 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన

**అశ్వరావుపేట, జూలై 30 (తెలంగాణ వాణి):**
రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలంలో రూ.2.77 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, గ్రామపంచాయతీ భవనం తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, గ్రామీణ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్టిఓ మధు, హౌసింగ్ పీడీ, పంచాయతీ అధికారి అనూష, అన్నపురెడ్డిపల్లి తాసిల్దార్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నరు.

## రాంపురంలో ఘనంగా బోనాల వేడుకలు



**టేకులపల్లి:తెలంగాణవాణి,జూలై 30**
టేకులపల్లి మండలం లోని రాంపురం గ్రామం లో గురువారం గ్రామదేవతలకు ఘనంగా బోనాల వేడుక నిర్వహించారు.ఈ బోనాల వేడుకలు గ్రామ మహిళలు బోనాలతో సాంప్రదాయ నృత్యాలతో వెళ్లి గ్రామదేవతలకు బోనం చెల్లించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యూపీఎస్సీ--2027 ఉచిత కోచింగ్‌ను బీసీ యువత సద్వినియోగం చేసుకోవాలి

**కలెక్టర్ దివాకర్ టీఎస్**



**ఖమ్మం, జూలై 30 (తెలంగాణ వాణి):**
యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్--2027 ఉచిత దీర్ఘకాలిక కోచింగ్ అవకాశాన్ని అర్హులైన బీసీ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్‌లో టీజీ బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కోచింగ్‌కు సంబంధించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఆగస్టు 7 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని, ఎంపికైన అభ్యర్థులకు ఆగస్టు 24 నుంచి పూర్తిగా ఉచిత కోచింగ్, స్టడీ మెటీరియల్, మాక్ టెస్టులు, స్టైపెండ్, పుస్తకాల గ్రాంట్ వంటి సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.అర్హులైన బీసీ అభ్యర్థులు గడువులోగా దరఖాస్తు చేసి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిణి జి. జ్యోతి,డైరెక్టర్ బీసీ స్టడీ సర్కిల్ గోన శ్రీలత,జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిణి మాధవి,ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకట్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులు,టీజీ బీసీ స్టడీ సర్కిల్ ప్రతినిధులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు,పాల్గొన్నారు...

## ఎడతెరిపి వర్షాలతో పొంగిపొర్లుతున్న వాగులు

### కొంత పంట నష్టం.. అయినా రైతుల్లో ఆనందం



**బుగ్గారం, జూలై 30 (తెలంగాణ వాణి):**
జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం పరిసర ప్రాంతాల్లో గత మూడు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి వర్షాలతో వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. యశ్వంతరావుపేట, శకల్ల, మద్దునూరు, సిరికొండ, గోపులాపురం, వెలుగొండ, చిన్నాపూర్, చందయ్యపల్లె, గంగాపూర్ తదితర గ్రామాల్లో భారీ వర్షాల కారణంగా చెరువులు, కుంటలు జలకళను సంతరించుకోగా, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. భారీ వర్షాల ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో పంట పొలాలకు గండ్లు పడి స్వల్ప నష్టం వాటిల్లింది. అయినప్పటికీ, గత కొంతకాలంగా అనావృష్టి కారణంగా ఆందోళన చెందిన రైతులు ఇప్పుడు సమృద్ధిగా కురిసిన వర్షాలతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చెరువులు, కుంటలు నిండడంతో పాటు భూగర్భ జలాలు పెరిగే అవకాశముందని, ఈ సీజన్‌లో పంటలకు సమృద్ధిగా నీరు అందుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. వర్షాలు ఇలాగే అనుకూలంగా కొనసాగితే ఖరీఫ్ పంటలకు మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉందని రైతులు పేర్కొన్నారు.

## అతివేగం బలి.. చికిత్స పొందుతూ యువకుడి మృతి

**జమ్మికుంట, జూలై 30 (తెలంగాణ వాణి)**



: అతివేగంగా నడిపిన ద్విచక్ర వాహనం అదుపుతప్పి జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. జమ్మికుంట మండలం గోపాలపురం--వావిలాల గ్రామానికి చెందిన పరకాల సాయికుమార్ (27) ఈ నెల 19న చేపూరి మహేష్‌తో కలిసి బైక్‌పై వెళ్తుండగా వావిలాల శివారులోని నగరం చెరువు కట్ట సమీపంలో ప్రమాదం జరిగింది. తలకు తీవ్ర గాయాలైన సాయికుమార్‌ను హైదరాబాద్‌కు తరలించగా, చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. మృతుడి తమ్ముడు పరకాల వినయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జమ్మికుంట పట్టణ సీఐ ఎస్. రామకృష్ణ గౌడ్ తెలిపారు

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి.. ఆరుగురు అరెస్ట్



**జహీరాబాద్/ఝరాసంగం, జూలై 30 (తెలంగాణ వాణి)**
: సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం తుమ్మనపల్లి గ్రామ శివారులోని ఓ రేకుల షెడ్డులో పేకాట ఆడుతున్న ఆరుగురిపై పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించారు. ఝరాసంగం ఎస్ఐ క్రాంతి పాటిల్ ఆధ్వర్యంలో జరిగిన దాడిలో ఆరుగురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి ?24,440 నగదు, పేకముక్కలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## సదర్ మాట్ బ్యారేజ్ పరిశీలించిన జగిత్యాల జిల్లా కలెక్టర్.



**ఇబ్రహీంపట్నం జూలై 30 (తెలంగాణ వాణి విలేకరి)**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని సదర్ మాట్ బ్యారేజ్ ని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఎస్పి అశోక్ కుమార్ సందర్శించారు బ్యారేజ్ వరద నీటి ప్రవాహం పెరగడంతో అధికారుల సమక్షంలో మూడు గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు నీటి ప్రవాహం బ్యాచ్ భద్రత పరిసరాల ప్రాంతాలను పరిస్థితి కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబదిత అధికారులు పాల్గొన్నారు.

## ఊరగుంట చెరువుకు పొంచిన ముప్పు

### ముందస్తు చర్యలతో తప్పిన ప్రమాదం



**బుగ్గారం, జూలై 30 (తెలంగాణ వాణి):**
జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని ఊరగుంట చెరువు భారీ వర్షాలతో పూర్తిస్థాయిలో నిండిపోవడంతో కట్టకు ముప్పు ఏర్పడింది. పరిస్థితిని గమనించిన అధికారులు, ప్రజాప్రతినిధులు అప్రమత్తమై చెరువుకు సురక్షితంగా గండి కొట్టి నీటిని కిందకు విడుదల చేశారు. ఈ చర్యతో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. తహసీల్దార్ భూమేశ్వర్, ఎంపీడీవో సుమంత్, ఎస్ఐ సతీష్, ఇరిగేషన్ ఏఈ ప్రదీప్, పంచాయతీ కార్యదర్శి అక్బర్‌తో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నగునూరి నర్సగౌడ్, ఉపసర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పరిస్థితిని పర్యవేక్షించారు.

# హుస్నాబాద్‌లో నూతన ట్రాఫిక్ అవుట్‌పోస్ట్ ప్రారంభం

**హుస్నాబాద్, జూలై 30 (తెలంగాణ వాణి):**
ప్రజల సౌకర్యం, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన నూతన ట్రాఫిక్ అవుట్‌పోస్ట్‌ను కమిషనర్ ఆఫ్ పోలీస్ రష్మి పెరుమాళ్ గురువారం ప్రారంభించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ట్రాఫిక్ నియంత్రణను మరింత బలోపేతం చేసేందుకు త్వరలో అదనపు సిబ్బందిని నియమిస్తామని సీపీ తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ కుశాల్కర్, హుస్నాబాద్ ఏసిపి సదానందం, హుస్నాబాద్ సీఐ శ్రీధర్,చేర్యాల సీఐ రమేష్, ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డి, డివిజన్ పీఎస్ ఎస్ఐలు లక్ష్మారెడ్డి, అభిలాష్, మహేష్, ప్రశాంత్ సిబ్బంది పాల్గొన్నారు.




## వైభవంగా మైసమ్మ అమ్మవారి ప్రతిష్టా మహోత్సవం

**తిమ్మాపూర్, జూలై 30 (తెలంగాణ వాణి):**
కరీంనగర్ పదో డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన మైసమ్మ దేవాలయంలో అమ్మవారి ప్రతిష్టా మహోత్సవం గురువారం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ కొమరయ్య ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా ప్రతిష్టా కార్యక్రమాలు నిర్వహించగా, కాలనీవాసులు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దైవభక్తి మానసిక ప్రశాంతతను అందిస్తుందని, ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో



ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా పరిషత్ సీఈఓ కె. నరేందర్

**పెద్దపల్లి, జూలై 30 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
పెద్దపల్లి జిల్లా పరిషత్ కార్యనిర్వహణాధికారి (సీఈఓ) కె. నరేందర్ అంతర్గాం మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు.ఎంపీడీవో జి. తిరుపతి, ఎంపీఓ బి. వేణుమాధవ్, ఏపీఓ రమేష్, సూపరింటెండెంట్ ఎస్. రవిబాబుతో పాటు కార్యాలయ సిబ్బందితో సమావేశమై మండలంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు.ప్రస్తుతం కొనసాగుతున్న వర్షాకాల పరిస్థితుల నేపథ్యంలో కాలానుగుణంగా ప్రబలే వ్యాధుల నివారణ చర్యలు, జలసిరి కార్యక్రమం సమర్థవంతమైన అమలు, తాగునీటి పరిశుభ్రత, గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, దోమల నివారణ చర్యలు, నిల్వ నీరు లేకుండా చర్యలు చేపట్టడం, ప్రజల్లో అవగాహన కల్పించడం తదితర అంశాలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. వర్షాకాలంలో ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. మరిగించి చల్లార్చిన తాగునీటిని మాత్రమే వినియోగించాలని,



జ్వరం, దగ్గు, విరేచనాలు తదితర అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించేలా ప్రజలకు సూచించాలని తెలిపారు. ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ ప్రజారోగ్య పరిరక్షణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా పరిషత్ సీఈఓ కె. నరేందర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి. తిరుపతి, ఎంపీఓ బి. వేణుమాధవ్, ఏపీఓ రమేష్, సూపరింటెండెంట్ ఎస్. రవిబాబు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు పోలీసుల పూర్తి అప్రమత్తత..

### మూడు ప్రత్యేక రెస్క్యూ బృందాలు సిద్ధం

**జగిత్యాల: జులై 30 తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు మూడు ప్రత్యేక రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణతో పాటు అవసరమైతే లైఫ్ జాకెట్లు, రెస్క్యూ కిట్లు, పడవలతో సహాయక చర్యలు చేపడతామని వెల్లడించారు. ప్రజలు వాగులు, వరద ప్రవాహాలను దాటే ప్రయత్నం చేయకుండా అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్థానిక



పోలీసులకు లేదా డయల్-100కు సమాచారం అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు

## భారీ వర్షాలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తం




**జగిత్యాల, జూలై 30 (తెలంగాణ వాణి):**
జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. గురువారం అధికారులతో నిర్వహించిన సమీక్షలో గోదావరి పరీవాహక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా, ముంపు ప్రాంతాల పర్యవేక్షణ, అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. పునరావాస కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని, పట్టణాల్లో డ్రైనేజీల శుభ్రత, విద్యుత్ భద్రత, అత్యవసర బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో 24 గంటలు పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్లు బి. రాజ్ గౌడ్, బి.ఎస్. లతతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ప్రమాదకర ప్రాంతాల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

**ఇబ్రహీంపట్నం : జూలై 30 (తెలంగాణ వాణి విలేకరి)**
భారీ వర్షాల కారణంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్--ఫకీర్ కొండాపూర్ గ్రామాల మధ్య ప్రవహిస్తున్న వాగును జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, జిల్లా పోలీసుసూపరింటెండెంట్ అశోక్ కుమార్ తో కలిసి పరిశీలించారు. వాగులో ప్రవాహ పరిస్థితులను పరిశీలించి ప్రజల భద్రతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.వర్షాల కారణంగా వాగుల ప్రవాహం ఎక్కువ ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు వాటిని దాటేందుకు ప్రయత్నించవద్దని సూచించారు.లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రమాదకర ప్రాంతాల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి అని అన్నారు. తహసిల్దార్ వరప్రసాద్ ఎంపీడీవో గణేష్ డి.ఎస్.పి రాములు సిఐ సురేష్ బాబు ఎస్సై నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## పెండింగ్ బిల్లుల కోసం కాంట్రాక్టర్ల ధర్నా

**మాల్కాజిగిరి, జూలై 30 (తెలంగాణ వాణి):**
మాల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎంఎంసీ కార్యాలయం ముందు కాంట్రాక్టర్లు ధర్నా నిర్వహించారు. ఉప్పల్ జోనల్ కమిషనర్ పరిధిలో బిల్లుల మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కరించకపోతే దశలవారీగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎంసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్ వైస్ ప్రెసిడెంట్ రవీంద్ర సాగర్ జనరల్ సెక్రటరీ శివరాత్రి మల్లేష్‌లతో పాటు అసోసియేషన్ సభ్యులు, కాంట్రాక్టర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులు వరితోపాటు పునాస పంటలు వేయాలి



**రాజపేట్ జూలై: 30(తెలంగాణ వాణి విలేకరి)**
రాజపేట మండలంలోని పాముకుంట గ్రామంలో రైతు వేదిక సెక్టర్లో ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు కురువక రైతులు వరి,తోపాటు పునాస పంట వేయాల్సిందిగా మాట్లాడిన పిఎసిఎస్ చైర్మన్ మహేందర్‌గౌడ్ సర్పంచ్ నరేష్‌గౌడ్ కోరారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో ఏఈవోలు ఉప సర్పంచ్ మాజీ సర్పంచులు ఉపసర్పంచ్ రైతాంగం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగేళ్లైనా పూర్తి కాని హుస్నాబాద్ గ్రంథాలయం: బీఎస్పీ




**హుస్నాబాద్, జూలై 30 (తెలంగాణ వాణి):**
హుస్నాబాద్‌లో నూతన గ్రంథాలయ భవన నిర్మాణం ప్రారంభమై నాలుగేళ్లు గడిచినా పూర్తి కాకపోవడం దురదృష్టకరమని బీఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ విమర్శించారు. రూ.50 లక్షలతో ప్రారంభించిన భవనం అదనపు నిధులు మంజూరైనా ఇంకా అందుబాటులోకి రాకపోవడంతో గ్రంథాలయం అద్దె భవనంలోనే కొనసాగుతోందని అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగుల ప్రయోజనాల దృష్ట్యా భవనాన్ని వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫాంల పంపిణీలో జాప్యంపై కూడా ఆందోళన వ్యక్తం చేశారు.

## లెవెల్ బ్రిడ్జిని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



**కోరుట్ల రూరల్, జూలై 30 (తెలంగాణ వాణి):**
జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని కల్లూరు--సర్వరాజుపల్లి గ్రామాల మధ్య ఉన్న లెవెల్ బ్రిడ్జిని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ గురువారం పరిశీలించారు. అధిక వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు, బ్రిడ్జిల వద్ద అనవసరంగా వెళ్లొద్దని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ కృష్ణచైతన్య, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో రామకృష్ణ, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంపల్లి నుంచి లక్ష క్యూసెక్కుల నీటి విడుదల..
## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**పెద్దపల్లి, జూలై 30 (తెలంగాణ వాణి):**
ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి సాయంత్రం సుమారు లక్ష క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని 29వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని, రవి సూచించారు. నదులు, వాగులు, కాలువలు, నీటి ప్రవాహ ప్రాంతాలకు వెళ్లవద్దని, ముఖ్యంగా రైతులు, పశువుల కాపర్లు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ సమాచారాన్ని ఇతరులకు కూడా చేరవేసి అందరూ సురక్షితంగా ఉండేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులుగా రజిత,
## కార్యదర్శిగా సాయికృష్ణ ఎన్నిక.



**హుస్నాబాద్ జూలై 30 (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ పట్టణంలోని అనబేరి సింగిరెడ్డి అమరులభవన్ లో అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించినహుస్నాబాద్,అక్కన్నపేట మండలాల మహాసభ లో భాగంగా హుస్నాబాద్ మండల ఏఐవైఎఫ్ నూతన కార్యవర్గ కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. ఏఐ వై ఎఫ్ మండల అధ్యక్షులుగా దొంతర బోయిన రజిత, కార్యదర్శిగా జాగిరి సాయికృష్ణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో పదవీ బాధ్యతలుఅప్పగించినందుకు విద్యార్థులను, యువకులను,మత్తుకు మాదక ద్రావ్యలకు అలవాటు కాకుండా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని తెలిపారు.అదేవిదంగా మా ఎన్నిక కు సహకరించిన సీపీఐ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్ రెడ్డి,ఏ ఐ వై ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు సీపీఐ హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపే మల్లేష్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్, బిచ్చాల శ్రీనివాస్, మండల మహా సభలో మా ఎన్నిక కు సహకరించిన ప్రతీ ఒక్కరికీ, మీడియా, పత్రిక సోదరులకు పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు.

## భారీ వర్షాల వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పాడి ఉదయ్ నందన్ రెడ్డి

**వీణవంక , జూలై 30 ( తెలంగాణ వాణి ప్రతినిధి):**
తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని యుప్టీవీ ట్యూరిటో వ్యవస్థాపకుడు, సీఈఓ పాడి ఉదయ్ నందన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం ప్రభుత్వం, స్థానిక అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు వెళ్లవద్దని, ముఖ్యంగా వరద నీరు ప్రవహిస్తున్న ప్రాంతాల్లో ప్రయాణాలను పూర్తిగా నివారించాలని సూచించారు. నదులు, వాగులు, చెరువుల సమీపానికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నీటి మట్టం ఆకస్మికంగా పెరిగే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ తీగల సమీపంలో తిరగవద్దని, పాత లేదా శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించే వారు అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని సూచించారు. చిన్నారులను వరద నీటిలో ఆడనివ్వకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.అలాగే నీరు నిలిచిన రహదారులపై వాహనాలు నడపడం ప్రమాదకరమని పేర్కొంటూ, అలాంటి మార్గాలను వీలైనంత వరకు నివారించాలని కోరారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే స్థానిక అధికారులను లేదా అత్యవసర సేవలైన 108 అంబులెన్స్, 100 పోలీస్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ, జాగ్రత్తలు పాటిస్తే ప్రాణనష్టం, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని పాడి ఉదయ్ నందన్ రెడ్డి పేర్కొన్నారు.

## సివిల్ రైట్స్ డే సందర్భంగా గ్రామసభ



**జమ్మికుంట, జూలై 30 (తెలంగాణ వాణి):**
సివిల్ రైట్స్ డే సందర్భంగా జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ గడ్డం సుధాకర్ మాట్లాడుతూ పౌరులు తమ రాజ్యాంగబద్ధమైన హక్కులు, విధులపై అవగాహన పెంపొందించుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎస్ఐ రవి శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరమని తెలిపారు. అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రెవెన్యూ సేవలు, గ్రామాభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామస్థుల నుంచి వినతులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా తోట సమ్మయ్య.



**హుస్నాబాద్ జూలై 30 (తెలంగాణ వాణి ఆర్ సి)**
భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చాజిల్లాఉపాధ్యక్షుడిగా హుస్నాబాద్ పట్టణానికి చెందిన తోట సమ్మయ్యనియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్ష బాధ్యతలు అప్పగించిన బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తననియామకానికిసహకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, రాష్ట్ర నాయకులు లక్కిరెడ్డి తిరుమల, కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గనాయకులందరికీఆయనధన్యవాదాలు తెలిపారు.కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రజినీకర్ రెడ్డి నాయకత్వంలో పార్టీ బలోపేతానికి, రైతుల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పని చేస్తానని సమ్మయ్య పేర్కొన్నారు. తనతో పాటు నియమితులైన జిల్లా కిసాన్ మోర్చా కమిటీ సభ్యులందరికీశుభాకాంక్షలు తెలియజేశారు.

## జలసిరిపై ప్రత్యేక గ్రామసభ



**నాగిరెడ్డిపేట మండలం జులై 30:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలం లోని గోపాలపేట గ్రామంలో జలసిరిపై ప్రత్యేక గ్రామసభను ఏర్పాటు చేశారు . ఈ గ్రామసభను గ్రామ సర్పంచ్ వంశీకృష్ణ ఎంపీడివో గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ గ్రామ సభలో భాగంగా ఎంపీడీవో గంగాధర్ మాట్లాడుతూ..... ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని తెలిపారు . బోరు బావుల వద్ద రీఛార్జ్ సోప్ పీట్ లను ఏర్పాటు చేసుకొని ప్రతి వర్షపు నీటి పెట్టు వృధా కాకుండా పెంచుకునేందుకు వర్షాధారకుంటలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు . గ్రామ సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్ గ్రామ సభను ఉద్దేశించి మాట్లాడుతూ సూచనలను సలహాలను తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా గ్రామ పాలకవర్గం , గ్రామ కార్యదర్శి , పెద్దలు తదితరులు పాల్గొన్నారు .

# ట్రాఫిక్ రద్దీకి చెక్..

- ఎంఐజి--తెల్లాపూర్ మధ్య రెండో రైల్వే అండర్‌పాస్‌కు స్థల పరిశీలన
- డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి ఆధ్వర్యంలో అధికారుల పరిశీలన



**పటాన్ చెరు, జూలై 30 (తెలంగాణ వాణి):**
ఎంఐజి కాలనీ--తెల్లాపూర్ మధ్య నెలకొన్న తీవ్ర ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రతిపాదిత రెండో రైల్వే అండర్‌పాస్ నిర్మాణానికి అధికారులు గురువారం స్థల పరిశీలన నిర్వహించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పటాన్ చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి మాట్లాడుతూ, రాబోయే రెండు రోజుల్లో డిజిటల్ సర్వేను పూర్తి చేసి నివేదికను రైల్వే అధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు. పరిశీలనలో తెల్లాపూర్ నెయిబర్‌హుడ్ అసోసియేషన్ అధ్యక్షుడు రమణ ఈశ్వరగారి, స్థానిక నివాసితులు పాల్గొన్నారు. ప్రస్తుతం ఉన్న అండర్ పాస్ వద్ద నెలకొన్న తీవ్ర ట్రాఫిక్ రద్దీతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, రెండో అండర్ పాస్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక చొరవ తీసుకుని సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తున్న మెదక్ పార్లమెంట్ సభ్యుడు ఎం. రఘునందన్ రావుకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. రెండో రైల్వే అండర్‌పాస్ నిర్మాణం పూర్తయితే ఎంఐజి కాలనీ, తెల్లాపూర్, పరిసర ప్రాంతాల మధ్య రాకపోకలు మరింత సులభతరం కావడంతో పాటు ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గి వేలాది మంది రోజువారీ ప్రయాణికులకు ఉపశమనం లభించనుంది.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మార్వో,ఎంపీడీఓ సందర్శన...

**స్వయంగా సహాయక చర్యల్లో పాల్గొన్న అధికారులు...**




**రాయికల్: జూలై 30(తెలంగాణ వాణి):**
రాయికల్ మండలంలో భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచనలు చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో ఎంపీడీఓ చిరంజీవి మరియు ఎమ్మార్వో నాగార్జున రాయికల్ మండలంలోని పలు గ్రామపంచాయతీలను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు మరియు జి పి ఓ లను అప్రమత్తం చేస్తూ చర్యలు వెంటనే చేపట్టాలని ఆదేశించారు.వరద నీరు ప్రవహిస్తున్న వంతెనలు,కల్వర్టుల వద్ద స్టాపర్లు/బ్యారికేడ్లు ఏర్పాటు చేసి ప్రజలు మరియు వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయాలి.శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి,వారికి అవసరమైన వసతి మరియు ఇతర ఏర్పాట్లు చేయాలి.చెరువులు,కుంటలు నిండిన నేపథ్యంలో చేపలు పట్టేందుకు లేదా సందర్శన కోసం ఎవరూ వెళ్లకుండా తగిన చర్యలు తీసుకోవాలి. మరియు ప్రజలకు అవగాహన కల్పించాలి.లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉంటే తక్షణమే డీ-వాటరింగ్ చర్యలు చేపట్టి నీటిని తొలగించాలి.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, జీ పి ఓ లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ప్రజలు అవసరం లేకుండా వరద ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## ఎస్సీలకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి వెంటనే భర్తీ చేయాలి

**ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి,అలిగే జీవన్**



**సంగారెడ్డి :నారాయణఖేడ్ జూలై 30 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నారాయణఖేడ్ నియోజకవర్గ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) అభ్యర్థికి కేటాయిస్తూ వెంటనే భర్తీ చేయాలని హై కోర్టు న్యాయవాది, సామాజిక ఉద్యమనేత, ఆర్ పి ఐ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అలిగే జీవన్ డిమాండ్ చేశారు.రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఎస్సీ సమాజానికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఇస్తామని బహిరంగంగా హామీ ఇచ్చారని, ప్రజలకు ఇచ్చిన మాటను వెంటనే నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. రాజ్యాంగ విలువలను గౌరవించే ప్రతి ప్రజాప్రతినిధి ఇచ్చిన హామీని అమలు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు.ఎస్సీ వర్గాలకు రాజకీయ, సామాజిక న్యాయం జరగాలంటే మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపించాలని అన్నారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు మరియు ఎమ్మెల్యే వెంటనే చర్యలు తీసుకుని ఎస్సీ అభ్యర్థిని మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించాలని డిమాండ్ చేశారు.లేకపోతే నారాయణఖేడ్ నియోజకవర్గ వ్యాప్తంగా నిరసన యాత్ర చేపట్టి ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామని, ఎస్సీలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని అలిగే జీవన్ తెలిపారు. ఈ నిరసన యాత్రకు ప్రజాసంఘాలు, దళిత సంఘాలు, యువత, ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

## జమ్మికుంట 4వ వార్డులో వరదనీటి పారుదల పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**జమ్మికుంట, జూలై 30, :తెలంగాణ వాణి**
జమ్మికుంట పట్టణ పరిధిలోని 4వ వార్డులో ప్రస్తుత వర్షాకాలంలో వరదనీరు సజావుగా వెళ్లేలా చేపడుతున్న శానిటేషన్ బృందం పనులను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులు మినహా ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచించారు. వర్షాకాలంలో గోరువెచ్చని నీటిని తాగడం అలవాటు చేసుకోవాలని, పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. పరిశుభ్రత పాటించకపోతే అంటువ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు.పట్టణంలో ఎక్కడా వర్షపు నీరు నిల్వ ఉండకుండా శానిటేషన్ సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పోల్నేని అజయ్ రావు, మున్సిపల్ సిబ్బంది, శానిటేషన్ బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు ఇల్లు కూలిన బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి



**జగిత్యాల: జులై 30 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
సారంగపూర్ మండలం పెంబట్ల, కోనపూర్ గ్రామాల్లో భారీ వర్షాలతో నీటమునిగిన లోతట్టు ప్రాంతాలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా అధిక వర్షాలకు పాస్తం స్వప్న, ఆమె సోదరులు పరమేశ్, దుర్గేష్‌ల ఇల్లు పూర్తిగా కూలిపోవడంతో సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ఎమ్మార్వో, ఆర్డీవో అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన జీవన్ రెడ్డి, పూర్తిగా కూలిన ఇంటికి ప్రభుత్వ జీవో ప్రకారం రావాల్సిన నష్టపరిహారాన్ని పూర్తి స్థాయిలో అందించాలని కోరారు. అలాగే బాధిత కుటుంబానికి ప్రభుత్వం ద్వారా కొత్త ఇల్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనిపై అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడిన జీవన్ రెడ్డి, ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తానని, ఇల్లు మంజూరయ్యేలా అధికారులతో చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఇల్లు నిర్మాణం ప్రారంభించినప్పుడు తమ వంతు ఆర్థిక సహాయం కూడా అందిస్తామని తెలిపారు. తక్షణ అవసరాల కోసం బాధిత కుటుంబానికి నగదు సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల రమేశ్, బీఆర్ఎస్ నాయకులు తేలు రాజు, వాసం శ్రీనివాస్, అలీమ్, జనార్దన్, వెంకటేశ్, వేణు, మల్లయ్య పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**: నారాయణఖేడ్ ఎస్సై శ్రీశైలం**



**నారాయణఖేడ్, జూలై 30 (తెలంగాణ వాణి ప్రతినిధి**
: నారాయణఖేడ్ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నారాయణఖేడ్ ఎస్సై శ్రీశైలం సూచించారు. అవసరం ఉంటే తప్ప ఎవరూ ఇళ్ల నుంచి బయటకు రావద్దని, వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లుతున్న ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.తక్కువ ఎత్తులో ఉన్న వంతెనలు, రహదారులపై వరద నీరు ప్రవహిస్తున్న సమయంలో వాటిని దాటేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు. విద్యుత్ తీగలు తెగిపడి కనిపించినా వాటికి దూరంగా ఉండి వెంటనే విద్యుత్ శాఖ లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే వెంటనే పోలీసు శాఖకు సమాచారం ఇవ్వాలని, ప్రజల భద్రత కోసం పోలీసు యంత్రాంగం 24 గంటలూ అప్రమత్తంగా పనిచేస్తోందని ఎస్సై శ్రీశైలం తెలిపారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి అధికారుల సూచనలను పాటించి తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యా కిట్ల పంపిణీ

**పటాన్ చెరు, జూలై 30 (తెలంగాణ వాణి)**
: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రుద్రారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్‌లు, స్టేషనరీ కిట్లు, భోజన ప్లేట్లను పంపిణీ చేశారు. గత 12 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ కార్యక్రమం 'వెల్త్ అవుట్ ఆఫ్ వేస్ట్ (డబ్ల్యూఓడబ్ల్యూ)'లో భాగంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వ్యర్థ కాగితాన్ని రీసైక్లింగ్ చేసి అందిన విద్యా సామగ్రిని పేద విద్యార్థులకు పంపిణీ చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గీతం హైదరాబాద్ రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ పీవీ నాగేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.






## జలసిరిపై ప్రత్యేక గ్రామసభ

**నాగిరెడ్డిపేట మండలం జులై 30:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలం లోని గోపాలపేట గ్రామంలో జలసిరిపై ప్రత్యేక గ్రామసభను ఏర్పాటు చేశారు . ఈ గ్రామసభను గ్రామ సర్పంచ్ వంశీకృష్ణ ఎంపీడివో గంగాధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ గ్రామ సభలో భాగంగా ఎంపీడీవో గంగాధర్ మాట్లాడుతూ..... ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని తెలిపారు . బోరు బావుల వద్ద రీఛార్జ్ సోప్ పీట్ లను ఏర్పాటు చేసుకొని ప్రతి వర్షపు నీటి పెట్టు వృధా కాకుండా పెంచుకునేందుకు వర్షాధారకుంటలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు . గ్రామ సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్ గ్రామ సభను ఉద్దేశించి మాట్లాడుతూ సూచనలను సలహాలను తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా గ్రామ పాలకవర్గం , గ్రామ కార్యదర్శి , పెద్దలు తదితరులు పాల్గొన్నారు .

## కల్లూరు వాగు బ్రిడ్జిపై చెత్త తొలగింపు



**కోరుట్ల రూరల్, జూలై 30 (తెలంగాణ వాణి):**
కల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలో కోరుట్ల--రాయికల్ ప్రధాన రహదారిపై ఉన్న వాగు బ్రిడ్జిపై భారీ వర్షాల కారణంగా పేరుకుపోయిన గుర్రపు డెక్క, కలుపు, ఇతర చెత్తను జేసీబీ సహాయంతో తొలగించారు. దీంతో వర్షపు నీటి ప్రవాహం సాఫీగా కొనసాగేలా చర్యలు చేపట్టారు. వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు వాగులు, బ్రిడ్జిల వద్దకు వెళ్లకుండా, వరద నీటిని దాటే ప్రయత్నం చేయవద్దని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సీఐ లక్ష్మీనారాయణ, కోరుట్ల ఎంపీడీవో వోదెల రామకృష్ణ, కల్లూరు గ్రామ సర్పంచ్ చిట్నేని లత--రమేష్, ఉప సర్పంచ్ జంగా స్వామి, వార్డు సభ్యుడు శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి శ్రీరాముల సరిత, పోలీసు సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాయికోడ్ లో కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**రాయికోడ్:జూలై 30(తెలంగాణ వాణి ప్రతినిధి)**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం గురువారం రాయికోడ్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హ కుటుంబానికి సమర్థవంతంగా చేరవేయడమే లక్ష్యమని అతిథులు పేర్కొన్నారు.తహసీల్దార్ ఆశాజ్యోతి, నాయబ్ తహసీల్దార్ నరేష్ ,మాజీ డీసీయంఎస్ చైర్మన్ సిద్ధన్నపాటిల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కేదారనాథ్ పాటిల్, వీరభద్ర ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి,అల్లాపూర్ సర్పంచ్ చరణ్ కుమార్,రాయికోడ్ సర్పంచ్ రాధ తుకారాం,మాజీ పిఏసిఎస్ చైర్మన్ , చైర్మన్ నాగశెట్టి పాటిల్,మాజీ చైర్మన్ నజీర్,యువత అధ్యక్షులు విదర్శన్ రెడ్డి,మాజీ యువజన అధ్యక్షులు ప్రభాకర్ మరియు వివిధ గ్రామాల సర్పంచ్‌లు,మాజీ సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజపేట మండల రేషన్ డీలర్ల నూతన కార్యవర్గం ఏర్పాటు



**రాజపేట జూలై: 30(తెలంగాణ వాణి విలేకరి)**
రాజపేట మండల రేషన్ డీలర్ల నూతన అధ్యక్షులుగా రాజపేట - 1 రేషన్ షాప్ డీలర్ సోమసాని రాజు ను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజాపేట మండల రేషన్ డీలర్ల సర్వసభ్య సమావేశం వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా సోమసాని రాజు, ప్రధాన కార్యదర్శిగా రేణికుంట గంధమల్ల విజయలక్ష్మి, కోశాధికారిగా రాజాపేట -2 నంగునూరి రాజేశ్వర్, గౌరవాద ్యక్షులుగా రఘునాథ పురం కలకుంట్ల పోచయ్య లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల డీలర్లు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను చేనేత శాలువాలతో సత్కరించి అభినందించారు. ఎంపిక పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ, డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు సోమసాని రాజు ఈ సందర్భంగా తెలిపారు.

# ఆర్టీఐ అమలులో నిర్లక్ష్యం.. అధికారికి రూ.10 వేల జరిమానా

**దేవరకొండ, జూలై 30 (తెలంగాణ వాణి):**




సమాచార హక్కు చట్టం--2005 ప్రకారం కోరిన సమాచారాన్ని గడువులోగా అందించని ప్రజా సమాచార అధికారిపై తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ రూ.10 వేల జరిమానా విధించింది. నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం పోల్కంపల్లి సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహానికి సంబంధించిన సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించడంతో రాష్ట్ర సమాచార కమిషనర్ మొహ్సిన్ పర్వీన్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. వారం రోజుల్లో జరిమానా చెల్లించి, అప్పీలుదారుకు పూర్తి సమాచారాన్ని అందించాలని కమిషన్ ఆదేశించింది. ఈ నిర్ణయాన్ని ఆర్టీఐ రాష్ట్ర అధ్యక్షుడు డా. కొర్ర కిషన్ నాయక్ స్వాగతిస్తూ, సమాచార హక్కు చట్టం అమలులో ఇది కీలక నిర్ణయమని పేర్కొన్నారు.

# స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వర్ణ పథక విజేత ప్రవల్లికకు ఘన సన్మానం



**డిండి జులై 30 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
చైనా లో నిర్వహించిన మొదటి ఆసియ బ23 అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లో 4ఐ400 రిలే లో భారత దేశం తరుపున స్వర్ణ పతాకం సాధించిన డిండి పరుగుల రాణి నారిమళ్ళ ప్రవల్లికకి స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగాసన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు సభ్యులు నారిమల్ల ప్రవళిక మరియు కోచ్ పరశు రాములను శాలువాలతో సన్మానించి డిండి గ్రామ పేరును దేశవ్యాప్తంగా చాటి చెప్పిన నారిమల్ల ప్రవళిక మరియు వారి తల్లిదండ్రులకు కోచ్ కు జ్ఞాపకలు అందించడం జరిగింది.

# వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి

**నారాయణఖేడ్, జూలై 30 (తెలంగాణ వాణి ప్రతినిధి):**




ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి సూచించారు. భారీ వర్షాల కారణంగా పాత ఇళ్లలో నివసిస్తున్న వారు తగుజాగ్రత్తలు తీసుకోవాలని ,చెరువులు, వాగులు, కాలువలు ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్నందున వాటిని దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితులు మినహా అనవసర ప్రయాణాలను నివారించాలని, పిల్లలను వరద నీటి ప్రవాహాల వద్దకు వెళ్లనివ్వొద్దని సూచించారు. విద్యుత్ తీగలు తెగిపడి కనిపిస్తే వాటికి దూరంగా ఉండి వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. వర్షాల కారణంగా ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ప్రజల భద్రత కోసం పోలీసు శాఖ ఎల్లప్పుడూ అప్రమత్తంగా పనిచేస్తోందని డీఎస్పీ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉంటూ అధికారుల సూచనలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని ఆయన అన్నారు.

# రేపటి మహాధర్నాను విజయవంతం చేయండి: తపస్




**పటాన్‌చెరు/పెద్దశంకరంపేట, జూలై 30 (తెలంగాణ వాణి):**
ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 1న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) పిలుపునిచ్చింది. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంఘం నాయకులు సత్యకుమార్, ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ పెండింగ్ పీఆర్సీ నివేదిక విడుదల చేసి 51 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించాలని, డీఏ బకాయిలు, పెండింగ్ బిల్లులు చెల్లించాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు, మోడల్ స్కూల్, కేజీబీవీ, సమగ్ర శిక్ష, పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో ధర్నాకు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ గుజ్జరి రవి, మండల శాఖ అధ్యక్షులు సత్య కుమార్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, మండల బాధ్యులు సచిన్, కాన్షీరామ్, లక్ష్మణ్, శ్రీనివాస్, సాయి కుమార్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే నాలుగు రోజులు అత్యంత కీలకం

- ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత వేగవంతం చేయండి
- బల్దియా పరిధిలో పటాన్ చెరును ప్రథమ స్థానంలో నిలుపుదాం
- మన ఓటు.. మన హక్కు
- పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్ చెరు, జూలై 30, (తెలంగాణ వాణి):**
కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ముగియడానికి మరో నాలుగు రోజుల సమయం మాత్రమే ఉందని.. ఎస్ఐఆర్ లో తమ ఓటు వివరాలు నమోదు చేయించుకుని ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎస్ఐఆర్ లో పాల్గొని.. పూర్తి వివరాలు అందించాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పటాన్ చెరు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని.. ప్రతి ఓటుకు దేశం, రాష్ట్రం, నియోజకవర్గ అభివృద్ధి నిర్ణయించే శక్తి ఉంటుందని అన్నారు. గురువారం ఉదయం పటాన్ చెరు పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో నియోజకవర్గ స్థాయి ముస్లింలు, క్రిస్టియన్లు, మిల్లర్స్, సెంట్రింగ్ అసోసియేషన్ సభ్యులకు ఎస్ ఐ ఆర్ అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 రోజులుగా ఎస్ఐఆర్ అంశంపై నియోజకవర్గ వ్యాప్తంగా సమావేశాలు, సదస్సులతో పాటు వివిధ మాధ్యమాల ద్వారా ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. జూలై 30వ తేదీ ఉదయం 10:00 గంటల వరకు నియోజకవర్గం వ్యాప్తంగా 63.27 శాతం మాత్రమే నమోదు కావడం జరిగిందని తెలిపారు. బి ఎల్ వోల ద్వారా దరఖాస్తులు స్వీకరించి.. తిరిగి ఇవ్వకుండా ఉన్న ప్రతి ఓటరు వెంటనే వాటిని సమర్పించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన బలమైన ఆయుధం ఓటు హక్కు అని, దీనిని నిర్లక్ష్యం చేయడం అంటే మన బంగారు భవిష్యత్తును చీకటిమయం చేసుకోవడమేనని అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఓటు అత్యంత కీలకమని.. స్థానికంగా ఓటు హక్కు కలిగిన ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొని.. నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేయాలని విజ్ఞప్తి చేశారు. మసీదులు, చర్చిలు, దేవాలయాలు, ప్రార్థన స్థలాలలో రాబోయే నాలుగు రోజులపాటు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, తాజా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఎం డీ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మాదిరి పృథ్వి రాజ్, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ మత, కుల సంఘాల పెద్దలు, వివిధ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం వైఫల్యానికి బీఆర్ఎస్‌దే బాధ్యత

**-మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**



**మంచిర్యాల,జూలై 30 (తెలంగాణ వాణి):**
రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మంచిర్యాలలోని తన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పనలో లోపాల కారణంగా రాష్ట్ర ఖజానాపై వేల కోట్ల రూపాయల భారం పడిందని ఆరోపించారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నీటిని పంపింగ్ చేయడం వల్ల భారీగా విద్యుత్ వ్యయం అవుతోందని, అవసరం లేకున్నా పంపింగ్ చేస్తే మరో రూ.4 వేల కోట్ల ప్రజాధనం వృథా అయ్యే అవకాశం ఉందని అన్నారు.ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టును కొనసాగించి ఉంటే తక్కువ వ్యయంతోనే సాగునీటి లక్ష్యం నెరవేరేదని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్ణయాలపై అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చెన్నూర్ ప్రాంతంలో బ్యాక్‌వాటర్ కారణంగా వేల ఎకరాల భూములు ప్రభావితమయ్యాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల హామీలను దశలవారీగా అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, రైతులకు బోనస్, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, పెన్షన్ల వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బొగ్గు గనుల వేలంలో పాల్గొనకపోవడంతో కొత్త గనులు రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంతో చర్చించి తాడిచెర్ల ఫేజ్-2, ఆర్‌కే ఓపెన్‌కాస్ట్, మందమర్రి ప్రాంతంలో కొత్త గనులు సాధించిందని మంత్రి వెల్లడించారు. ఈ ప్రాంతంలో ఉపాధి, అభివృద్ధికి మరిన్ని చర్యలు చేపడతామని తెలిపారు.

# భారీ వర్షాల నేపథ్యంలో పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలి

**ఇబ్రహీంపట్నం, జూలై 30 (తెలంగాణ వాణి):**



జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని అఖిల భారత యాదవ్ మహాసభ జిల్లా యువజన అధ్యక్షుడు రెబ్బటి రాజశేఖర్ యాదవ్ కోరారు. వాగులు, వంకలు, చెరువుల సమీపానికి పశువులను తీసుకెళ్లవద్దని, ఉరుములు, మెరుపుల సమయంలో చెట్ల కింద, విద్యుత్ తీగల వద్ద ఉండవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెటర్నరీ హెల్ప్‌లైన్ 1962, అంబులెన్స్ 108, పోలీసు సహాయం కోసం 100కు కాల్ చేసి సేవలు పొందాలని విజ్ఞప్తి చేశారు.

# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

**ప్రజలకు బోస్లే మోహన్‌రావు పటేల్ సూచన**

**నిర్మల్ - భైంసా: జూలై 30 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,ప్రజా ట్రస్ట్ చైర్మన్ బోస్లే మోహన్‌రావు పటేల్ కోరారు.వాగులు, వంకలు,వరద ప్రవాహాల వద్దకు వెళ్లొద్దని విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన తీగలకు దూరంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించాలని అధికారుల సూచనలు పాటిస్తూ ప్రజలు సురక్షితంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# వర్షాలకు దెబ్బతిన్న సర్వీస్ రోడ్డుకు శాశ్వత పరిష్కారం

**రోడ్డు, బాక్స్ కల్వర్ట్, లైటింగ్ పనులు చేపట్టాలి..**

**మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**



**రామకృష్ణాపూర్,జూలై 30 (తెలంగాణ వాణి):**
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దుబ్బపల్లి--జీఆర్ఎం టౌన్‌షిప్‌ను కలిపే సర్వీస్ రోడ్డు దెబ్బతిన్న ప్రాంతాన్ని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి గురువారం పరిశీలించారు. రామకృష్ణాపూర్ వైపు నుంచి భారీగా వచ్చిన వర్షపు నీరు కాలువలో ఉధృతంగా ప్రవహించడంతో రోడ్డు కొంతభాగం కొట్టుకుపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.సమస్యను స్థానికులు మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా దెబ్బతిన్న రోడ్డును వెంటనే పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీటి ప్రవాహాన్ని నియంత్రించేందుకు బాక్స్ కల్వర్ట్ నిర్మాణంతో పాటు అవసరమైన చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకుంటానని మంత్రి తెలిపారు. అవసరమైతే కేంద్ర రహదారుల శాఖ మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లి జాతీయ రహదారుల అధికారులతో సమన్వయం చేసుకుని శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ప్రజల భద్రత, రాకపోకల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని పనులను వేగంగా పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్, నాయకులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలపై యంత్రాంగం అప్రమత్తం.. 'జీరో క్యాజువాలిటీ' లక్ష్యం





**ఆదిలాబాద్, జూలై 30 (తెలంగాణ వాణి):**
రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రాణనష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించి, ముంపు ప్రాంతాల పర్యవేక్షణ, అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు.
జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ జిల్లాలో రెడ్ అలర్ట్ కొనసాగుతోందని, ప్రాజెక్టులు, చెరువుల నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. నీరు ప్రవహిస్తున్న 27 లో-లెవల్ కాజ్‌వేల వద్ద రాకపోకలను నిలిపివేసి, జలపాతాలకు పర్యాటకుల ప్రవేశాన్ని తాత్కాలికంగా నిషేధించినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు జిల్లాలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఆర్. ఎస్ చిత్రు, జిల్లా వ్యవసాయ శాఖ రవీందర్, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, డి ఎం అండ్ ఎచ్ ఓ డా. సాధన, ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, పంచాయతీ రాజ్ ఈ ఈ శివరాం, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.3 లక్షలు డిమాండ్.. బ్లాక్‌మెయిల్ ఆరోపణలు

- అంజనీపుత్ర సంస్థపై అసత్య ప్రచారం చేస్తామని బెదిరింపులు
- పోలీసులకు ఫిర్యాదు.. కేసు నమోదు

**మంచిర్యాల,జూలై 30 (తెలంగాణ వాణి):**
అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థపై అసత్య కథనాలు, సోషల్ మీడియా పోస్టులు చేస్తామని బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేశారన్న ఆరోపణలపై ముగ్గురిపై మంచిర్యాల పోలీసులు కేసు నమోదు చేశారు. సంస్థ యజమాని గుర్రాల శ్రీధర్ ఫిర్యాదు మేరకు తెలుగు ప్రభ రిపోర్టర్ అనీష్, గొర్లపల్లి సురేష్, అగ్నిధార రిపోర్టర్ రవికుమార్ యాదవ్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గుర్రాల శ్రీధర్ ఫిర్యాదు ప్రకారం.. సంస్థపై తప్పుడు ప్రచారం చేస్తూ రూ.3 లక్షలు ఇవ్వాలని అనీష్, సురేష్ డిమాండ్ చేశారని ఆరోపించారు. బెదిరింపుల నేపథ్యంలో జూన్ 29న అనీష్‌కు రూ.50 వేల నగదు ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం మిగిలిన డబ్బుల కోసం సురేష్ వాట్సాప్ ద్వారా ఒత్తిడి చేస్తూ, సంస్థపై సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇదే క్రమంలో రవికుమార్ యాదవ్ కూడా వారితో కలిసి సంస్థపై తప్పుడు కథనాలు ప్రచారం చేస్తూ బెదిరింపులకు పాల్పడ్డారని శ్రీధర్ ఆరోపించారు. వాట్సాప్ సందేశాలు, కాల్ రికార్డులు, వీడియోలు, సోషల్ మీడియా పోస్టుల స్క్రీన్ షాట్లను పోలీసులకు ఆధారాలుగా అందించినట్లు తెలిపారు. సంస్థను ఉద్దేశపూర్వకంగా బ్లాక్‌మెయిల్ చేస్తూ, అసత్య ప్రచారానికి పాల్పడేవారిని ఇకపై ఉపేక్షించేది లేదని శ్రీధర్ స్పష్టం చేశారు. చట్టవిరుద్ధంగా సంస్థను ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు

# ప్రజారోగ్యానికి 24 గంటల అత్యవసర సేవలు

**-అత్యవసర వైద్య సహాయం కోసం కమాండ్ కంట్రోల్ రూమ్, హెల్ప్‌లైన్ ప్రారంభం**



**మంచిర్యాల, జూలై 30 (తెలంగాణ వాణి):**
జిల్లాలో ప్రజలకు అత్యవసర సమయాల్లో తక్షణ వైద్య సేవలు అందించేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 24 గంటలు పనిచేసే కమాండ్ కంట్రోల్ రూమ్, హెల్ప్‌లైన్ సేవలను ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ఈ సేవలను ప్రారంభించారు.జిల్లాలోని ఏ ప్రాంతంలోనైనా ప్రజలకు ఆరోగ్యపరమైన అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వైద్య ఆరోగ్యశాఖను సంప్రదించి అవసరమైన సహాయం పొందవచ్చని అధికారులు తెలిపారు. ముఖ్యంగా వ్యాధులు ప్రబలిన సందర్భాల్లో ప్రజారోగ్య పరిరక్షణకు తక్షణ చర్యలు చేపట్టేందుకు ఈ సేవలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ప్రజలు అత్యవసర ఆరోగ్య సమస్యలు, వ్యాధుల వ్యాప్తి తదితర అంశాలపై హెల్ప్‌లైన్‌ను సంప్రదించి వైద్య సలహాలు, అవసరమైన సేవలను పొందాలని అధికారులు సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా వైద్య ఆరోగ్యశాఖ నిరంతరం అందుబాటులో ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు విశ్వేశ్వర్ రెడ్డి, ఎపిడెమియాలజిస్ట్ సుమన్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సీహెచ్ఓ కాకినాడ వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది నీలిమ, సురేందర్, రవికిరణ్, రాజేష్, వసుమతి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ ఫోకస్

## ఓటర్ల హక్కుల పరిరక్షణకు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలి: కాంగ్రెస్ నాయకులు

**నిర్మల్ - భైంసా: జూన్ 30 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించింది.ఏఐసీసీ,ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సమావేశానికి ఉమ్మడి ఆదిలాబాద్--నిర్మల్ జిల్లా ఇన్‌చార్జిలు తాహెర్ బిన్ హాందాన్,మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్,నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు వెడ్మ బొజ్జు పటేల్, మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశంలో ముధోల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలు,గ్రామాలు,భైంసా పట్టణంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను సమీక్షించారు.ఓటరు నమోదు, ధృవీకరణ పనుల పురోగతిని తెలుసుకొని,అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా బీఎల్ఏలు,పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే పునాది అని పేర్కొన్నారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి అర్హ ఓటరికి న్యాయం జరిగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఓటర్ల హక్కులకు భంగం కలిగించే చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందని స్పష్టం చేశారు.





సమావేశంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటిల్,లోకేశ్వరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్తా గౌడ్, భైంసా మండల అధ్యక్షుడు గజానన్ పటేల్, కుబీర్ మండల అధ్యక్షుడు మైపాల్ రెడ్డి, ముధోల్ మండల అధ్యక్షుడు సాపేవారు కిష్టయ్య,ఏఎంసీ వైస్ చైర్మన్ ఎండి ఫారూక్ అహ్మద్, మాజీ జడ్పీటీసీ సూర్యం రెడ్డి, మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ రాజన్న,బీఎల్ఏలు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ వర్షాలపై యంత్రాంగం అప్రమత్తం.. 'జీరో క్యాజువాలిటీ' లక్ష్యం



**ఆదిలాబాద్, జూలై 30 (తెలంగాణ వాణి):**
రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రాణనష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించి, ముంపు ప్రాంతాల పర్యవేక్షణ, అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ జిల్లాలో రెడ్ అలర్ట్ కొనసాగుతోందని, ప్రాజెక్టులు, చెరువుల నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. నీరు ప్రవహిస్తున్న 27 లో-లెవల్ కాజ్‌వేల వద్ద రాకపోకలను నిలిపివేసి, జలపాతాలకు పర్యాటకుల ప్రవేశాన్ని తాత్కాలికంగా నిషేధించినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు జిల్లాలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఆర్. ఎస్ చిత్రు, జిల్లా వ్యవసాయ శాఖ రవీందర్, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, డి ఎం అండ్ ఎచ్ ఓ డా. సాధన, ఆర్ ఒబి ఈ ఈ రమేష్, పంచాయతీ రాజ్ ఈ ఈ శివరాం, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనమే జీవకోటికి ప్రాణదానం



**మందమర్రి జులై 30 (తెలంగాణ వాణి)**
పచ్చ దనమే జీవ కోటికి ప్రాణ దానమని ప్రతి ఒకరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కు పాటు పడాలని జిల్లా డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్ పేర్కొన్నారు. ఏరియాలోని కాసిపేట-2 గనిపై గురువారం ఘనంగా 'మెగా ప్లాంటేషన్' కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డి.ఎఫ్.ఓ రాహుల్ కిషన్ జాదవ్, జి.ఎం రాధాకృష్ణ, విజయకుమార్, ఎ ఫ్డి ఓ, బెల్లంపల్లి, పూర్ణచందర్, ఎఫ్ ఆర్ ఓ, బెల్లంపల్లి, సర్వేశ్వరరావు, ఎ ఫ్డి ఓ మంచిర్యాల ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలు నాటి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు..అనంతరం డి ఎఫ్ ఓ రాహుల్ ?కిషన్ జాదవ్ మాట్లాడుతూ మొక్కలు నాటడం భావి తరాల భవిష్యత్తుకు మార్గమని, ?ఒక మొక్కను నాటడం అంటే ఒక ప్రాణాన్ని నిలబెట్టడమేనని అన్నారు. కాలుష్య రహిత వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో, పని ప్రదేశాల్లో మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం జివెల్ ప్రసాద్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, అధికారులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో మూడో రోజు నర్సుల నిరసన




**బాన్సువాడ, జూలై 30 (తెలంగాణ వాణి):**
బాన్సువాడ మాతా శిశు ఆసుపత్రిలో సస్పెండ్ అయిన ఇద్దరు నర్సులకు మద్దతుగా వైద్యులు, పారామెడికల్ సిబ్బంది మూడో రోజు కూడా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. బాలింతల కేసులో నర్సుల సస్పెన్షన్, మత్తు వైద్యుడి తొలగింపును ఖండిస్తూ, ముందుగా మెమో ఇవ్వకుండా తీసుకున్న చర్యలు సరికావని పేర్కొన్నారు. సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేసి, తొలగించిన మత్తు వైద్యుడిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శ్రీలత, ప్రకాష్, సాయిలు, ప్రవీణ్ తో పాటు పారామెడికల్ సిబ్బంది సాగర్, హిమాయత్, హెడ్ నర్స్ అమృత తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**మందమర్రి జులై 30 (తెలంగాణ వాణి)**
గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు పరమత్తంగా ఉండాలని అధికారులు ఎల్ల వేళల ప్రజలకు అందుబాటులో ఉండాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి సూచించారు. భారీ వర్షాల నేఫధ్యం లో గురువారం మందమర్రి పట్టణంలోని పలు ప్రాంతాలను మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర టెంపుల్ ప్రాంతంలో భారీ వర్షాల కారణంగా అయిల్ల కనకమ్మ నివాస గృహం కూలిపోవడంతో సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం విద్యానగర్‌లోని అమ్మగుడి (కామాఖ్య దేవాలయం) సమీపంలో వర్షపు నీటితో కాలువ పొంగి పొర్లుతూ ప్రవహిస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక పూజారి సతీష్ భవాని కాలువ పొంగిపొర్లడం వల్ల అమ్మవారి గుడికి దర్శనానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రివర్యుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి వివేక్ సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు చేపట్టి నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చూడడంతో పాటు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ పర్యటనలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, తహసీల్దార్ శ్రీ సతీష్ , మున్సిపాలిటీ ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ వి. వసంత్, మున్సిపాలిటీ సిబ్బంది సంబంధిత అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాకు 12 గంటల రెడ్ అలర్ట్.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఆదిలాబాద్, జూలై 30 (తెలంగాణ వాణి):**
జిల్లాలో భారీ వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో రాబోయే 12 గంటల పాటు రెడ్ అలర్ట్ అమల్లో ఉంటుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి తాంసి మండలం భీమన్న వాగు కల్వర్టు, మత్తడి వాగు ప్రాజెక్టును పరిశీలించిన ఆయన, ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని సూచించారు. వాగులు, కాజ్‌వేలు, చెక్‌డ్యామ్‌లను దాటవద్దని, ప్రమాదకర ఇళ్లలో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో 1800 425 1939 లేదా 100కు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో తాంసి, తలమడుగు తహసీల్దార్లు గణేష్, రాజ్ మోహన్, నీటి పారుదల శాఖ



అధికారులు ఈఈ నరేష్, డిఈఈ శ్రీనివాస్ రావు, ఏఈఈ హరీష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తర్నం జాతీయ రహదారిపై ట్రాఫిక్ పరిస్థితి పరిశీలించిన ఎస్పీ

**ఆదిలాబాద్, జూలై 30 (తెలంగాణ వాణి):**
భారీ వర్షాల కారణంగా జైనథ్ మండలం తర్నం గ్రామం సమీపంలోని అండర్‌బ్రిడ్జిపై నీరు ప్రవహించడంతో జాతీయ రహదారి--353బిపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సంఘటన స్థలాన్ని పరిశీలించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వాగులు, కల్వర్టుల వద్ద ప్రత్యేక నిఘా కొనసాగించాలని, అవసరమైతే ట్రాఫిక్‌ను మళ్లించాలని సూచించారు. వరద నీరు ప్రవహిస్తున్న ప్రాంతాల్లో ప్రజలు ప్రయాణాలు చేయవద్దని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, జైనథ్ సిఐ జి శ్రావణ్, ఎస్ఐ పి గౌతమ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాగు దాటుతూ మహిళ మృతి

**నిర్మల్, జూలై 30(తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం లోని ఎర్వచింతల్ గ్రామానికి చెందిన బల్లి వాగు దాటుతూ పారు బాయి(45) అనే మహిళ మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు చామన్ పల్లి గూడెం నుండి పెన్షన్ తీసుకునేందుకు ఎర్వచింతల్ గ్రామానికి వచ్చింది. తిరుగు ప్రయాణంలో వాగు దాటుతుండగా నీటిలో కొట్టుకుపోయింది. నీటిలో కొట్టుకు పోతున్న ఆమెను గమనించిన స్థానికులు ఒడ్డుకు చేర్చినారు. అప్పటికే ఆమె మృత్యువాత పడినట్లు వారు తెలిపినారు. భారీ వర్షాలకు వాగులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో మహిళ వాగులో పడి మృతి చెందడం ఈ ప్రాంతంలో కలకలం రేపింది.



## పుల్లెంలలో అభివృద్ధి పనుల పరిశీలన.. పేదల సమస్యలపై ఎమ్మెల్యే ఆరా

**చౌటుప్పల్, జూలై 30 (తెలంగాణ వాణి):**
మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చండూరు మండలం పుల్లెంల గ్రామంలో మార్నింగ్ వాక్ నిర్వహిస్తూ అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలను పరిశీలించారు. రోడ్డు విస్తరణ పనులు, నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ, ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రం, కమ్యూనిటీ హాల్‌లను తనిఖీ చేసి పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిరుపేదల గుడిసెలను సందర్శించి ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులపై ఆరా తీశారు. అర్హులైన పేదలను గుర్తించి జాబితా సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.



అనంతరం నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు.

## భారీ వర్షాలపై కలెక్టరేట్‌లో ప్రజల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**నిర్మల్, జూలై 30(తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజల సౌకర్యార్థం కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. జిల్లా ప్రజలకు భారీ వర్షాలు, వరదల కారణంగా ఏవైనా ఇబ్బందులు కలిగినట్లయితే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబరు 9100577132 ను సంప్రదించవచ్చునని పేర్కొన్నారు. 24 గంటల పాటూ కంట్రోల్ రూమ్ సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజల నుంచి వచ్చే కాల్స్ స్వీకరిస్తారని వివరించారు. వర్షాలు, వరదల వల్ల ప్రజలు ఎవరికైనా ఇబ్బందులు కలిగినట్లయితే పై కంట్రోల్ రూమ్ నంబరునకు సంప్రదించి సహాయం పొందవచ్చునని కలెక్టర్ ఆ ప్రకటన ద్వారా తెలిపారు.

## భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా చండూరు అభివృద్ధి: ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి

**చౌటుప్పల్, జూలై 30 (తెలంగాణ వాణి):**
రాబోయే 25 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని చండూరు మున్సిపాలిటీ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలో పర్యటించిన ఆయన పీహెచ్‌సీ, బస్టాండ్, నిర్మాణంలో ఉన్న మున్సిపల్ భవనం, జంగాల కాలనీ తదితర ప్రాంతాలను పరిశీలించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. మున్సిపల్ కార్యాలయ నిర్మాణం, తాగునీటి సౌకర్యాలు, అంతర్గత రోడ్లు, భూగర్భ డ్రైనేజీ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పీహెచ్‌సీలో యునాని విభాగాన్ని సందర్శించి మందులు స్వీకరించిన ఎమ్మెల్యే, యునాని వైద్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు ప్రభుత్వ భూములను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట



చండూరు మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ బూతరాజు దశరథ, అన్ని వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ మల్లేశం, డి ఈ మనోహర, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## కుంటాల జలపాతం వద్ద పరిస్థితి పరిశీలించిన ఎస్పీ

**ఆదిలాబాద్, జూలై 30 (తెలంగాణ వాణి):**
జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. జైనథ్, తలమడుగు, ఇచ్చోడ, నేరడిగొండ మండలాలతో పాటు కుంటాల జలపాతం వద్ద పరిస్థితిని సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. వాగులు, వంకలు, బ్రిడ్జిలు, లోతట్టు ప్రాంతాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ప్రజలు నీటి ప్రవాహాలను దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్-100కు సమాచారం ఇవ్వాలని, డీడీఆర్ఎఫ్ బృందాలు 24 గంటలు సిద్ధంగా ఉన్నాయని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే , ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, జైనథ్ సీఐ జి. శ్రావణ్, ఇచ్చోడ రూరల్ సీఐ సీహెచ్. రమేష్, ఇచ్చోడ ఎస్‌హెచ్ఓ కె. నరేష్ కుమార్, ఎస్ఐ పి. గౌతమ్తో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ

**ఎల్లారెడ్డి, జూలై 30 (తెలంగాణ వాణి):**



భారీ వర్షాల నేపథ్యంలో పిట్లం మండల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని ఎస్ఐ బి. ఆంజనేయులు సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండవద్దని, వాగులు, వంతెనలు, నదులను దాటే ప్రయత్నం చేయవద్దని, విద్యుత్ స్తంభాలు, తెగిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లవద్దని, తాగునీటిని మరిగించి ఉపయోగించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని, సెల్ఫీల కోసం లేదా చేపల వేటకు ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లి ప్రాణాలను ప్రమాదంలో పడవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## గురుకుల పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేసిన బాన్సువాడ ఎమ్మెల్యే




**బాన్సువాడ జులై 30 తెలంగాణ వాణి ప్రతినిధి**
బాన్సువాడ నియోజకవర్గం, బీర్కూర్ మండల కేంద్రంలో గల మహాత్మాగాంధీ జ్యోతిబాపూలె బీసీ గురుకుల పాఠశాల మరియు కళాశాల ను బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థుల సౌకర్యార్థం 30 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న మరుగుదొడ్లను పరిశీలించి నాణ్యతా లోపం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు మొదట భోజనశాలను తనిఖీ చేసి, విద్యార్థుల కోసం వంటలో వినియోగించే అన్ని రకాల కూరగాయలు, పప్పులు, దినుసులు సక్రమంగా కలిపి రుచికరంగా వండాలని తయారీదారులకు సూచించారు.స్టోర్ రూం లోని ఆహార పదార్థాలు బియ్యం, పప్పులు, ఇతర సరుకులు, దినుసులు, కూరగాయలు ఎప్పటికప్పుడు తాజాగా తెప్పించుకోవాలని, పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పోచారం గారు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో బీర్కూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## చిలుకూరు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

**చిలుకూరు, జూలై 30 (తెలంగాణ వాణి):**
వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ గురువారం చిలుకూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసులు, ఆన్‌లైన్ ఫిర్యాదుల నిర్వహణను పరిశీలించి, కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మండలంలో అక్రమ కార్యకలాపాలపై పటిష్ట నిఘా ఉంచాలని, ప్రజల వద్దకే వెళ్లి పోలీసు సేవలు అందించాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణా రెడ్డి, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మగ్దుం అలీ, స్థానిక ఎస్సై బండి మోహన్ బాబు, స్టోర్ ఆర్ఎస్ఐ అశోక్, డిసిఆర్బి సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సీసీ సందీప్, ఐటి కోర్ కానిస్టేబుల్ సురేందర్, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## గ్రామాభివృద్ధికి సమన్వయంతో కృషి చేయాలి: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హసన్‌పర్తి, జూలై 30 (తెలంగాణ వాణి):**
గ్రామాభివృద్ధికి అధికారులు, సర్పంచులు సమన్వయంతో పనిచేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సూచించారు. హసన్‌పర్తి ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని తాగునీరు, పారిశుద్ధ్యం, వ్యవసాయం, సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించారు. అనంతరం పదవీ విరమణ చేయనున్న ఎంపీవో కరుణాకర్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శేషాద్రి, డీఆర్‌డీవో పీడీ శ్రీనివాస్, స్పెషల్ ఆఫీసర్ మోహన్, ఎంపీడీవో సుమనవాణి,మండల రెవెన్యూ అధికారి కిరణ్ కుమార్ ,మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ , కాంగ్రెస్ మండల పార్టీఅధ్యక్షుడు అశోక్, మాజీ అధ్యక్షుడు పో రెడ్డి మహేందర్ రెడ్డి, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు రాకేష్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వర్షాల దాటికి కూలిని ఇంటి గోడ

### తప్పిన కుటుంబం ప్రాణాపాయం



**మహాదేవపూర్, జూలై 30 (తెలంగాణ వాణి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండలం మద్దులపల్లి గ్రామంలో భారీ వర్షాల కారణంగా ఓ ఇంటి గోడ కూలిపోయిన ఘటన గురువారం చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన చక్కినారపు మల్లయ్య నివాసంలోని ఇంటి గోడ గత రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాలకు పూర్తిగా తడిసిపోవడంతో గురువారం మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో ఒక్కసారిగా కూలిపోయింది. ఘటన సమయంలో కుటుంబ సభ్యులు ఇంట్లో లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.బాధితుడు చక్కినారపు మల్లయ్య మాట్లాడుతూ, నిరంతర వర్షాల కారణంగా గోడ తడిసి కూలిపోయిందని, తమ కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని తెలిపారు. ప్రభుత్వం స్పందించి తమకు తక్షణ ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.సంఘటన విషయం తెలుసుకున్న మద్దులపల్లి గ్రామ సర్పంచ్ ఘటన స్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## పోలేని గూడెం గ్రామంలో జలసిరి' కార్యక్రమంలో ఎంపీడీవో, ముక్క పాటి నరసింహారావు

### ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి



**పోలేని గూడెం జూలై 30( తెలంగాణ వాణి ):**
చిలుకూరు మండలం, పోలేని గూడెం గ్రామంలో జలసిరి కార్యక్రమాన్ని ఎంపిడిఓ ముక్కపాటి నరసింహారావు ప్రారంబించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వర్షపు నీటిని పొదుపు చేయడం, భూగర్భ జలమట్టాలను గణనీయంగా పెంచడం లక్ష్యంగా తెలంగాణ జలసిరి'కార్యక్రమాన్ని ప్రారంభించిందని. ప్రతి ఇంటికీ ఒక ఇంకుడు గుంత, ప్రతి పొలానికీ ఒక పంట కుంట (ఫార్మ్ పాండ్), ప్రతి ఊరికీ ఒక ఊట కుంట" అనే నినాదంతో ఈ పథకం ముందుకు సాగుతోంది. భవనాలపై పడే వర్షపు నీటిని నిల్వ చేసే పద్ధతులను ప్రోత్సహించాలని,ఎల్‌నినో లేదా కరువు పరిస్థితులను అధిగమించడానికి గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణను ఒక ప్రజా ఉద్యమంగా మలచడమే దీని ముఖ్య ఉద్దశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలేనిగూడెం,సర్పంచ్ బాధే.లింగయ్య, కార్యదర్శి, అంజయ్య, ఈసి, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పెద్దలు, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ-ఆఫీస్ ద్వారానే ఫైళ్లు పంపాలి: కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, జూలై 30 (తెలంగాణ వాణి):**
జిల్లాలోని అన్ని శాఖలు, మండల కార్యాలయాలు ఇకపై ఈ-ఆఫీస్ ద్వారానే ఫైళ్లు పంపాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.గురువారం కలెక్టరేట్‌లో తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఎంలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ-ఆఫీస్ అమలు, ఇందిరమ్మ ఇళ్లు, ఎస్ఐఆర్, భూభారతి పెండింగ్ దరఖాస్తులు, పాఠశాల విద్యార్థుల యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై సమీక్షించారు. భూభారతి ఫైళ్లన్నీ ఈ-ఆఫీస్ ద్వారానే పంపాలని, ఆగస్టు 7లోగా పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ గడువు ముగిసేలోపు ఎన్యూమరేషన్, డిజిటలైజేషన్ పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల గుడిసెల సర్వేను వేగవంతం చేసి నివేదికలు సమర్పించాలని, జలసిరి పథకం కింద నీటి కుంటల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపడంతో పాటు వర్షాకాలాన్ని సద్వినియోగం చేసుకుని వనమహోత్సవం లక్ష్యాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, పి.డి డిఆర్డిఓ ఉమాదేవి, ఆర్డీఓ సుబ్రమణ్యం, డి.పి. ఒ రఘునాథ్ రెడ్డి, డిప్యూటీ సి ఈ. ఒ రామ మహేశ్వర్ రెడ్డి, పి.డి. హౌసింగ్ విటోబా, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, ఎంపీఓలు, ఎ పి యం లు, ఎ .పి.ఒ లు తదితరులు పాల్గొన్నారు



## కాలువల్లో పూడికను తొలగించాలి

**వనపర్తి : జూలై 30, (తెలంగాణ వాణి ప్రతినిధి)**
వనపర్తి జిల్లాలోని బండారు నగర్ లో వర్షాలు కురిసినప్పుడు రోడ్లపై నీరు నిలిచిపోతోంది. కాలువల్లో పూడిక పేరుకుపోవడం వల్ల మురుగు నీరు సక్రమంగా వెళ్లక, దోమలు పెరిగి అనారోగ్య సమస్యలు వస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. నీరు నిలిచే చోట చెత్తాచెదారం తొలగించి నీటి ప్రవాహం సజావుగా సాగేలా చూడాలని వారు కోరుతున్నారు. నీటితో నిండిన దారుల వల్ల పిల్లలు బడికి వెళ్ళలేకపోతున్నారని, ఈ సమస్యను మున్సిపల్ అధికారులు పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. డ్రైనేజీ కాలువ గురించి తెలుసుకున్న బీఆర్ఎస్ యువజన నాయకులు వజ్రాలరమేష్ అక్కడికి వెళ్లి పరిశీలించాడు. మున్సిపల్ అధికారులు సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు



## విద్యార్థులు సమస్యల కోసం రోడ్డెక్కిన నిరసన

- గాయత్రి పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలపై కలెక్టర్ తక్షణ స్పందన
- బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శివనాయక్

**వనపర్తి : జూలై 30, (తెలంగాణ వాణి ప్రతినిధి )**
వనపర్తి జిల్లా గాయత్రి పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాద బస్సులు ఆపకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం ఘటనపై వెంటనే స్పందించి, విద్యార్థుల భద్రత కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి, ఇకపై విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన వనపర్తి జిల్లా కలెక్టర్ కి ధన్యవాదాలు తెలియజేసిన బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శివనాయక్, టీజీవిపి రవి యాదవ్, ఎస్ఎఫ్ఐ కుమార్, మల్లేష్, వీరన్న నాయక్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నారులు పోసిన రైతులను ఆదుకోవాలి: సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి



**అశ్వరావుపేట, జూలై 30 (తెలంగాణ వాణి):**
మూకమామిడి ప్రాజెక్టు కింద నారులు పోసిన రైతులను ఆదుకునేందుకు సీతారామ ప్రాజెక్టు కాలువ నుంచి వెంటనే నీటిని విడుదల చేయాలని ములకలపల్లి మండల తహసీల్దార్ స్వాతి బిందుకు సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి రైతులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఆల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురవడంతో మూకమామిడి ప్రాజెక్టు నిండలేదని, ఇప్పటికే వేలాది ఎకరాల్లో రైతులు వరి నార్లు పోసి నీటి కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సీతారామ ప్రాజెక్టు కాలువ నుంచి నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయ కులు పోతుగంటి లక్ష్మణ్,శాస్త్ర బోయిన వెంకటేశ్వర్లు,ఎర్ర గొర్ల రామారావు,ఓరుగంటి శీను అ శోక్ శివ మరియు రైతులు పా పారావు కాంతారావు రాజులు నాగేష్ వెంకటేష్ శీను తదితరు లు పాల్గొన్నారు.

# కల్లూరులో ప్రజా దర్బార్ నిర్వహణ

**కల్లూరు, జూలై 30 (తెలంగాణ వాణి):**
కల్లూరు మున్సిపాలిటీలోని డీఎన్‌పీ ఫంక్షన్ హాల్‌లో గురువారం కల్లూరు, తల్లాడ మండలాలకు సంబంధించిన ప్రజా దర్బార్ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి, కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను నేరుగా మంత్రికి, ఎమ్మెల్యేకు అందజేశారు. ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే రాగమయి తెలిపారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏ సి పి వసుంధర యాదవ్, మున్సిపల్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్, ఖమ్మం జిల్లా ప్రభుత్వ అన్ని శాఖ ఉన్నత అధికారులు పాల్గొన్నారు.




## ఆయిల్‌పామ్ సాగు యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన



**అశ్వరావుపేట జూలై 30 (తెలంగాణ వాణి)**
గుంటూరు జిల్లా మంగళగిరి, బాపట్ల జిల్లా కొల్లూరు ప్రాంతా లకు చెందిన 50 మంది రైతులు గురువారం అశ్వారావుపేట లో ని ఉద్యానపరిశోధనాస్థానా న్ని సందర్శించారుఆయా ప్రాంతా ల్లో రైతులు కొత్తగా ఆయిల్‌పా మ్ సాగును చేపడుతున్న నే పథ్యంలో, ఆయిల్‌పామ్ సాగు విధానాలుసమగ్ర పంట యాజ మాన్య పద్ధతులపై అవగాహన పొందేందుకు ఈ క్షేత్ర సందర్శన ను నిర్వహించారుఈ సందర్భం గా ఉద్యాన పరిశోధనా స్థానం శాస్త్రవేత్త మరియు అధిపతి డా క్టర్ మజ్జిగ శ్రీనివాస్ రైతులతో మాట్లాడుతూ, ఆయిల్‌పామ్ తోటల ఏర్పాటు నుంచి దిగుబ డి దశ వరకు పాటించాల్సిన శా స్త్రీయ సాగుపద్ధతులను వివరిం చారునాణ్యమైన మొక్కల ఎం పిక, సరైన దూరంలో నాటడం, నీటి యాజమాన్యం, ఎరువుల యాజమాన్యంతోటల పరిశుభ్ర త, మొక్కల పెరుగుదలకు చేప ట్టాల్సిన చర్యలపై రైతులకు అ వగాహన కల్పించారు ఆయిల్ పామ్ పంటలో ఆశించే ప్రధాన చీడపీడల లక్షణాలు, వాటిని ప్రారంభ దశలో గుర్తించే విధా నం, సమగ్ర నివారణ చర్యలు, పురుగుమందులను సురక్షితం గా వినియోగించాల్సిన పద్ధతు లను వివరించారు. ఆయిల్‌పా మ్ తోటలతొలి దశల్లో రైతుల కు అదనపు ఆదాయం అందిం చేందుకు అనువైన అంతర పం టల సాగుపైనా సమగ్ర సమా చారం అందించారునేల స్వభా వం, నీటి లభ్యత, మార్కెట్ స దుపాయాలు, ఆయిల్‌పామ్ మొక్కల వయస్సును పరిగణ నలోకి తీసుకొని అనుకూల పంటలను ఎంపిక చేసుకోవాల ని తెలిపారు. ఆయిల్‌పామ్ మొక్కల పెరుగుదలకు ఆటం కం కలిగించే లేదా నీరు, పోషకా ల కోసం అధికంగా పోటీపడే పంటలను ఎంపిక చేయరాదని సూచించారు.అనంతరం రై తు లు ఉద్యాన పరిశోధనా స్థానం లోని ఆయిల్‌పామ్ తోటలు, వి విధ అంతర పంటల నమూనా లు, పరిశోధన క్షేత్రాలను, ప్రద ర్శనా క్షేత్రాలను సందర్శించారు. రైతులు అడిగిన సందేహాలకు డాక్టర్ మజ్జిగ శ్రీనివాస్ సమా ధానాలు ఇచ్చారు. ఆయిల్‌పా మ్ సాగును శాస్త్రీయ పద్ధతుల్లో చేపడితే స్థిరమైన దిగుబడులు, మెరుగైన ఆదాయం పొందవ చ్చని తెలిపారుఈ కార్యక్రమం లో మంగళగిరి ఉద్యాన అధి కారిణి కె. దీపిక, కొల్లూరు ఉ ద్యాన అధికారి కళ్యాణ్ చక్రవ ర్తి, ఉద్యాన శాఖ సిబ్బంది, దిమరియురైతులుపాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

### -చౌటుప్పల్ టి.జి.ఆర్.ఎస్ ప్రిన్సిపల్ విజిత

**చౌటుప్పల్, జులై 30 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**



యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పట్టణం బంగారుగడ్డ కాలనీలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 6,7,8 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ టి.విజిత గురువారం పత్రిక ఇచ్చిన ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆసక్తి గల విద్యార్థులు వచ్చేనెల ఆగస్టు 3వ తేదీ సాయంత్రం వరకు దరఖాస్తులను చౌటుప్పల్ పట్టణం బంగారుగడ్డ కాలనీలోని తెలంగాణ గురుకుల పాఠశాల, కళాశాలలో పూర్తి చేసిన దరఖాస్తులను అందజేయాలని కోరారు. విద్యార్థులు దరఖాస్తు తో పాటు వారి ఆధార్ కార్డు, రెండు పాస్ ఫోటోలు, బోనఫైడ్ జిరాక్స్ కాపీలను తప్పనిసరి జత చేయాలని తెలిపారు. దరఖాస్తు చేసిన విద్యార్థులకు ఆగస్టు 5వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు సర్వేల్ లోని తెలంగాణ గురుకుల బాలుర పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు తప్పనిసరి ఇట్టి అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నారా లోకేషను కలిసిన వనపర్తి నియోజకవర్గం నాయకులు




**వనపర్తి : జూలై 30, (తెలంగాణ వాణి ప్రతినిధి )**
ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పిలుపు మేరకు ఆదోని కార్యకర్తల సమావేశం మీటింగ్ కు వనపర్తి నియోజకవర్గం నుంచి హాజరైన ఖిల్లా ఘణపురం మాజీ ఉప సర్పంచ్ బండారి యాదగిరి తన ఎదలపై ఎన్టీఆర్ నారా లోకేష్ నారా చంద్రబాబునాయుడు చిత్రాలను తన ఎదలపై పచ్చబొట్టు వేయించు కున్నందుకు ఇంతటి అభిమానం గల కార్యకర్త ఉన్నందున గర్విస్తున్నాను అని కొనియాడారు. పసుపు సైనికుడు ప్రత్యేకంగా ఆహ్వానించి మా యొక్క కార్యకర్తల సమస్యలు అలాగే మీ ప్రాంతంలో ఉన్న ప్రతి పనిని పార్టీ పిలుపు మేరకు పార్టీ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని భవిష్యత్తులో మీరు చేసే మంచి పనులు వలన పార్టీ గుర్తించి మీకు మంచి భవిష్యత్తు ఉంటుందని భరోసా కల్పించారు పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరు వర్గ బేధాలు లేకుండా ప్రతి ఒక్కరు కలుపుకొని ప్రతి పనిని బాధ్యతగా చేయాలని సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి వనపర్తి నియోజ కవర్గం హడాక్ నెంబర్ కొత్త గొల్ల శంకర్ పాల్గొన్నారు.

## ప్రారంభమైన పాలిటెక్నిక్ భవనాల పనులు

- పరిశీలించిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు
- రాజాభవన పనులు కూడా త్వరగా చేపట్టాలని డిమాండ్ చేసిన అధ్యక్షుడు డా" సతీష్ యాదవ్



**వనపర్తి : జూలై 30, (తెలంగాణ వాణి ప్రతినిధి)**
పాలిటెక్నిక్ పాలిటెక్నిక్ భవన నిధుల మంజూరు కోసం పాటుపడ్డ పాలకులకు ధన్యవాదాలు తెలిపిన అఖిల పక్ష ఐక్యవేదిక గురువారం పరిశీలించిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు ఈ సందర్భంగా అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ రాజ భవనం శిథిలావస్థకు చేరిందని గత ప్రభుత్వంలో పోరాటం చేసి అప్పటి విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణని కలిసి విన్నవించుకుంటే ఆ సిఫార్సు తో 23 కోట్ల నిధులకు అంగీకారం తెలుపడంతో వచ్చిన నిధులు పనులు జరగకుంటే మళ్లీ పోరాటం చేసి సాధించుకున్న పనులు ఇప్పుడు మొదలయ్యాయి. నిధులు తేవడానికి కష్టపడ్డ ప్రతి నాయకునికి ధన్యవాదాలు తెలుపుతూ, పాలిటెక్నిక్ కళాశాల కొత్త భవనం పై అంతస్తులు, వాటి వెనుక హాస్టల్ బిల్డింగులు పరిశీలించడం జరిగింది. పనులు నాణ్యవంతంగా జరపాలని కాంట్రాక్టర్కు విజ్ఞప్తి చేస్తున్నామని,కానీ రాజప్రసాదం పనులు ఇంకా మొదలుకాకపోవడంతో అది శిథిలావస్థలో ఉన్నదనీ, కనుక వెంటనే వాటి పనులు మొదలు పెట్టాలని స్థానిక కలెక్టర్ కి, ఎమ్మెల్యే కి విజ్ఞప్తి చేస్తున్నామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కొత్త గొల్ల శంకర్ బీఎస్పీ నాయకులు మైబూస్ లోక్సత్తా నాయకులు రాజ్ కుమార్ బిజెపి నాయకులు రవి, రామస్వామి, శివకుమార్, చంద్రశేఖర్, సూర్య నాయక్, జయరాములు పాల్గొన్నారు.

